నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం
16 జూన్
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



# కోట్లలో.. తాగునీటి వ్యాపారం

ఉమ్మడి
గుంటూరు జిల్లాలో తాగునీటి సమస్య నీటి వ్యాపారానికి దారి తీసింది. మున్సిపాలిటీల్లో, గ్రామ పంచాయతీల్లో అంతంత మాత్రంగానే మంచినీరు సరఫరా అవుతోంది. అది కూడా శుభ్రంగా ఉండడం లేదు. ఆ నీరు తాగితే రోగాలబారినపడ్డట్లే. వైద్యానికి రూ. వేల ఖర్చు పెట్టుకోవడం కంటే మినరల్ వాటర్ తాగడం మంచిదనే నిర్ణయానికి ప్రజలు వచ్చేశారు. దీంతో మినరల్ వాటర్ బిజినెస్ మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. అన్ని వ్యాపారాల్లో ఉన్నట్లే నీటి వ్యాపారంలో కూడా అనేక మాయలు జరుగుతున్నాయి. అసలు మినరల్ వాటర్ అవునా కాదా? అనే సందేహంతో సహా పలు అక్రమాలు జరుగుతున్నాయి. జిల్లాలో అనధికారికంగా రెండు వేలకు పైగా వాటర్ ప్లాంట్లు ఉన్నట్టు అంచనా. వీటిలో ఎన్ని ప్రమాణాలు పాటిస్తున్నాయో చెప్పడం కష్టం. ఇలాంటి నీరు తాగి జనం రోగాలబారిన పడుతున్నారు...

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి కనీసం 1600 అడుగుల స్థలం ఉండాలి. ఆ స్థలంలో ఏర్పాటు చేసిన ప్లాంట్‌లో ఫిల్లింగ్ రూం, క్యాన్ల స్టోరేజ్ గది, మైక్రోబయాలజీ, కెమికల్ ల్యాబ్, ప్లాంట్ రూం తప్పనిసరిగా ఉండాలి. ఈ ప్రమాణాలతో ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే ఖర్చు బాగానే అవుతుంది. చాలా ప్రాంతాల్లో ఒక్క గదిలో వాటర్ ప్లాంట్‌ను నిర్వహిస్తున్నారు. అలాంటి ప్లాంట్లకు అనుమతి లేనట్లే. వాటర్ ప్లాంట్ నిర్వహణకు టెక్నీషియన్ అవసరం. ఎప్పటికప్పుడు నీటిని పరిశీలించి నెలకొకసారి వాటర్ ప్లాంట్ నీటిని వేరే ల్యాబరేటరీకి పంపించి పరీక్షలు నిర్వహించాలి. కెమికల్ టోటల్ వాటర్ డిసాల్వ్‌డ్ లెవెల్ ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలి. లేకపోతే ఆ నీరు తాగిన వాళ్లకు మోకాళ్ల నొప్పులు వస్తాయి. కొన్ని వాటర్ ప్లాంట్‌ల్లో మాత్రమే ఇలాంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. వాటన్నిటి రికార్డులు భద్రపరచాలి. అధికారులు తనిఖీలు నిర్వహించక పోవడంతో ఇష్టారాజ్యంగా వాటర్ ప్లాంట్లు పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.

**లక్షలాది లీటర్లు తోడేస్తున్నారు..**

బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) నిబంధనల ప్రకారం నాలుగువేల లీటర్ల సామర్థ్యం గల ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే రూ.20 లక్షలు వరకూ ఖర్చవుతుంది. నిర్వహించడానికి ఏడాదికి రూ.2 లక్షల వరకూ వ్యయం అవుతుంది. నీటి నమూనాలను పరీక్షించి రికార్డు చేసి ప్రతి

**మిగతా 3వ పేజీలో**

- మినరల్ మాయ
- అడ్డగోలుగా వాటర్ ప్లాంట్ల నిర్మాణం
- అనుమతులకు పాతర
- నీటి పరీక్షలు నిల్
- నిద్రావస్థలో అధికార గణం

# పవన్‌కు మరింత ప్రయారిటీ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఇప్పటికే డిప్యూటీ సీఎం పదవితో పాటు ఇతర శాఖలనూ పవన్‌కు కట్టబెట్టిన బాబు తాజాగా మరో నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు చంద్రబాబు మరింత ప్రయారిటీ ఇస్తున్నారు. ఇప్పటికే డిప్యూటీ సీఎం పదవితో పాటు ఇతర శాఖలనూ పవన్‌కు కట్టబెట్టిన బాబు తాజాగా మరో నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ప్రభుత్వ కార్యాలయాల్లోనూ తన ఫొటోలతో పాటు పవన్ ఫొటోలు కూడా ఉండాలని బాబు ఆదేశించినట్లు సమాచారం. ఈ మేరకు ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో బాబుతో పాటు పవన్ ఫొటోలను అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ పవన్ ఫొటోలు ఉండాలని బాబు ఆదేశించినట్లు తెలిసింది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఏర్పాటులో పవన్ కీలకంగా వ్యవహరించారు. మొదటి నుంచి బీజేపీతో జనసేన పొత్తులో ఉన్న సంగతి తెలిసిందే. ఎన్నికలకు ముందు జగన్ వ్యతిరేక ఓటు చీలకూడదనే లక్ష్యంతో టీడీపీతో కూటమి ఏర్పాటులో పవన్ ప్రధాన పాత్ర పోషించారు. జగన్‌ను గద్దె దించడమే ఏకైక ఎజెండాగా ఈ మూడు పార్టీలు సాగడం వెనుక కూడా పవన్ ఉన్నారనే చెప్పాలి. ఎప్పటికప్పుడూ జగన్‌పై వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కూటమి ఓట్లు చీలకుండా పవన్ తనదైన మార్క్ చూపించారు. జనసేన పోటీ చేయని చోట ఆ పార్టీ ఓట్లు టీడీపీ, బీజేపీకి వెళ్లేలా చేశారు. ఏపీ ఎన్నికల్లో కూటమి ఘన విజయంలో పవన్‌దే

## ప్రభుత్వ ఆఫీసుల్లో ఫొటోలు


ప్రధాన పాత్ర అని రాజకీయ విశ్లేషకులూ అంచనా వేస్తున్నారు. మరోవైపు స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో అరెస్టు అయి జైలులో ఉన్న బాబును కలిసి పవన్ స్థైర్యాన్ని అందించారు. ఆ వెంటనే టీడీపీతో పొత్తును ప్రకటించి ఏపీ రాజకీయ సమీకరణాలను మార్చేశారు. జనసేన పోటీ చేసిన 21 అసెంబ్లీ, 2 లోక్‌సభ స్థానాల్లోనూ విజయాలు సాధించేలా చూశారు. మరోవైపు బాబుతో కలిసి ప్రచారాన్ని పవన్ హోరెత్తించారు. దీంతో కూటమి అఖండ విజయాన్ని సాధించింది. అందుకే పవన్ కష్టాన్ని బాబు గుర్తిస్తున్నారు. పవన్‌కు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారు.



# త్వరలోనే నామినేటెడ్ పోస్టుల భర్తీ..

# కార్యకర్తల రుణం తీర్చుకుంటా

## ముఖ్యమంత్రి చంద్రబాబు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో పార్టీ కోసం కష్టపడిన వారి కోసం త్వరలోనే నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తానని తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి ఆయన మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నేతలతో టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, బూత్‌స్థాయి కార్యకర్తలు ఇందులో పాల్గొన్నారు. కింది స్థాయి నుంచి ఎవరు ఎక్కడ పార్టీ కోసం పని చేశారో వారికే పదవులు దక్కేలా అధ్యయనం ప్రారంభించామని ఈ సందర్భంగా చంద్రబాబు స్పష్టం చేశారు. నేతలు, కార్యకర్తలు సాధికారత సాధిస్తే పార్టీ పునాదులు బలంగా ఉంటాయని పేర్కొన్నారు. అన్న క్యాంటీన్లు ఎక్కడెక్కడ మూతపడ్డాయో వాటిని వందరోజుల్లోనే తెరిపించే కార్యక్రమం ఉంటుందన్నారు. గత 20 ఏళ్లలో ఎన్నడూ గెలవని సీట్లలో కూడా ప్రజలు తెదేపాకి అధికారాన్ని కట్టబెట్టారంటే అది వారు పెట్టుకున్న నమ్మకమని చెప్పారు. కూటమికి 93 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతానికిపైగా ఓట్లు వచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. కూటమిలోని మూడు పార్టీల పాత్ర ఎంతో కీలకంగా పనిచేసిందన్నారు. ఈ ఘన విజయానికి కారణమైన కార్యకర్తల రుణం తప్పకుండా తీర్చుకుంటానని చంద్రబాబు స్పష్టం చేశారు. ఐదేళ్ల పాటు కార్యకర్తలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. అధికారం ఉందని కక్ష సాధింపులు, ప్రజా వ్యతిరేక పనులు చేయవద్దని సూచించారు. ఎమ్మెల్యేలు, నేతలు.. కింది స్థాయి కార్యకర్తలను విస్మరించకూడదన్నారు. బాధ్యతగా, చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజలు మళ్లీ ఆదరిస్తారని దిశానిర్దేశం చేశారు.

# కారంపూడిలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి

## జూలకంటి బ్రహ్మారెడ్డికి బ్రహ్మరథం పట్టిన కార్యకర్తలు - పసుపు మయంగా మారిన కారంపూడి





కారంపూడి మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించి మొట్ట మొదటిసారిగా మాచర్ల నియోజకవర్గంలో కారంపూడిలో శని వారం జూలకంటి బ్రహ్మారెడ్డి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. కారంపూడి మండలం పేటసన్నేగండ్లలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు చేపట్టారు. అనంతరం స్వర్గీయ నందమూరి. తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసిన నివాళులర్పించారు. పేటసన్నేగండ్ల నుండి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి ప్రజలు అడుగడుగున బ్రహ్మరథం పలికారు. కూటమి నాయకులు, కార్యకర్తలు కారంపూడిని పసుపుమయం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఎంతో అభిమానంతో నియోజకవర్గ ప్రజలు నన్ను గెలిపించారాని వారందరికీ అండగా ఉండి నియోజకవర్గన్ని అభివృద్ధి చేస్తానని అయన అన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉన్నం. లక్ష్మీనారాయణ, గోళ్ళ. సురేష్, పంగుఊరి. అంజయ్య, చప్పిడి రాము, పంగులూరి పుల్లయ్య, జనసేన మాచర్ల నియోజకవర్గ సమన్వయకర్త బుసా. రామాంజనేయులు, కటికలు బాలకృష్ణ, తండా. మస్తాన్ జానీ, ఎస్పీ ఆర్ కృష్ణ, గోరంట్ల. నాగేశ్వరరావు, బొల్లినేని. మల్లికార్జున, బొల్లినేని శీను, కాల్వ. పేరయ్య, కర్నా సైదారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రత్తిపాటికి ఘన సన్మానం





చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: నియోజకవర్గ ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించి ..తనకు అప్పగించిన బాధ్యతలను త్రికరణ శుద్ధిగా అమలు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. శనివారం పట్నంలోని సాంబ శివనగర్ యూత్, టిడిపి పట్టణ ఉపాధ్యక్షుడు కుల్లి చిన్నబాబు ఆధ్వర్యంలో మన విజయం సాధించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావ కలిసి సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షల మేరకు పరిపాలన కొనసాగిస్తానని, సంక్షేమ అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందేలా కృషి చేస్తానని తెలిపారు కార్యకర్తలు నాయకులు ప్రజలతో మమేకమై వారి సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అందరి సహకారంతోనే ఇంతటి ఘన విజయం సాధ్యమైందని పుల్లారావు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి భీమవరం సుబ్బారావు, తెలుగు యువత నాయకులు సింగ్ అజిత్ కుమార్, చెల్లి రాంబాబు,బొమ్మినేని రామయ్య, సాతులూరి సతీష్, జంగా సురేష్, కార్యం శెట్టి ప్రశాంత్, బత్తుల నిరీక్షణ, చెల్లి క్రాంతి కుమార్, చింతా మంగయ్య, నంబూరి కనికరం, కొప్పుల అనిల్, చిట్లూరి కోటేశ్వరరావు, దుర్గాప్రసాద్ నాయక్ తదితరులు సాంబశివ నగర్ యూత్ పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో ముద్దాయి అరెస్టు

## రూ.10 లక్షల విలువ గల బంగారం,నగదు స్వాధీనం

## ఒక్కరోజులోనే కేసును ఛేదించిన పోలీసులు

## అభినందించిన డి.ఎస్.పి గురునాథ్ బాబు



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: దొంగతనం జరిగిన 24 గంటల్లోనే పోలీసులు ముద్దాయిని అరెస్టు చేసి సొత్తును స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే ఈ నెల 13వ తేదీన దొడ్లేరు గ్రామంలో వ్యవసాయ కూలీ పనులు చేసుకునే పోసిపోగు ఆంధ్రబాబు ఇంటిలో అర్ధరాత్రి ప్రవేశించి ట్రంక్ పెట్టెలో దాచుకున్న 155 గ్రాముల బంగారం,132 గ్రాముల వెండి వస్తువులు, 3,500 నగదును అపహరించారన్న ఘటనకు సంబంధించి పోలీసులు కేసును నమోదు చేశారు. జిల్లా ఎస్పీ మలిక గర్గ్ ఆదేశాల మేరకు డిఎస్పీ గురునాథ్ బాబు,సర్కిల్ సిఐ మంగరావు పర్యవేక్షణలో ఎస్సై మహమ్మద్ షఫీ విచారణ చేపట్టి ఒక్క రోజులోనే ముద్దాయిని అరెస్టు చేసి దొంగిలించిన మొత్తం సొమ్మును స్వాధీనం చేసుకున్నారని డిఎస్పీ పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. ముద్దాయి క్రోసురు మండలం అనంతవరం గ్రామానికి చెందిన వ్యక్తి అని మద్యానికి బానిసై చోరీలకు పాల్పడినట్టు చెప్పారు. ఐపిసి 457,380 సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసామన్నారు. విచారణలో పాల్గొన్న అధికారులకు, సిబ్బందికి డి.ఎస్.పి అభినందనలు తెలియజేశారు.

# కోడెలపై పెట్టిన కేసు జగన్ మీద కూడా పెట్టొచ్చు కదా!

## కోడెల శివరాం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ప్రజాధనంతో ఏర్పాటుచేసిన ఫర్నిచర్‌ను సొంతానికి వినియోగించు కుంటున్న మాజీ సీఎం జగన్‌పై కేసు నమోదు చేయాలని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడెల శివరాం ఓ ప్రకటనలో కోరారు. "మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్ ఆరోజు ఫర్నిచర్ తన వద్ద ఉందని చెప్పకపోతే ఎవరికీ తెలియదు. ఫర్నిచర్ తీసుకెళ్లాలని స్పీకర్‌కు లేఖ రాసిన తర్వాత ఆయనపై కేసు పెట్టారు. అప్పటి నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి ఫిర్యాదుతో కేసు నమోదైంది. ఐపీసీ 409 సెక్షన్ కింద పదేళ్లు శిక్షపడే కేసు పెట్టారు. అదే జగన్ నేడు.. తాడేపల్లి, లోటస్‌పాండ్‌లో ఇళ్ల మరమ్మతుల కోసం రూ.18 కోట్లు ఖర్చు చేశారు. ప్రజలను కలవటానికి చంద్రబాబు ఏర్పాటు చేసిన ప్రజావేదిక కూల్చి వేశారు. ప్రస్తుతం జగన్ తన నివాసంలో సీఎంవో కింద తెచ్చిన ఫర్నిచర్ ఇచ్చేస్తానని కనీసం లేఖ రాయలేదు. ఇప్పటిదాక ఫర్నిచర్ ఇవ్వనందుకు కోడెలపై పెట్టిన కేసే జగన్ మీద పెట్టొచ్చు కదా!" అని ప్రకటనలో పేర్కొన్నారు.

## నగరంలో అనధికార జంతు వధ నిషేధం

**కమీషనర్ నిర్మల్ కుమార్**



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ :** మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలో బక్రీదు పండగ సందర్భముగా పట్టణములోని ఆవులు, లేగ దూడలు, పాలిచ్చే గేదెలు మరియు ఇతర నిషిద్ధ పశువులను వధించరాదని కభేళా యజమానుదారులకు నగరపాలక సంస్థ కమిషనర్ నిర్మల్ కుమార్ తెలిపారు. అందుకు భిన్నముగా వ్యవహరించిన వారిపై జంతు వద నిరోధాల చట్టం 1960 ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రానున్న బక్రీద్ సందర్భంగా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అందరూ పాటించాలని నగర పాలక సంస్థ కమిషనర్ నిర్మల్ కుమార్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. జంతు హింస నివారణ చట్టాల ఉల్లంఘన జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈనెల 17న బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. దీనికి సంబంధించి హైకోర్టు నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఇప్పటికే సచివాలయ సిబ్బంది ని బృందాలుగా ఏర్పాటు చేసి నిఘా పెట్టామని పేర్కొన్నారు.

## గురుబ్రహ్మ పురస్కారానికి దరఖాస్తుల ఆహ్వానం

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** హైదరాబాద్ సర్వేజన సుఖినోభవంతు సామాజిక సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో జులై 21న గురుపౌర్ణమి సందర్భంగా గురుబ్రహ్మ, గురుశిరోమణి పురస్కారాల ఎంపికకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఈ.యస్.యస్. నారాయణ మాస్టారు ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రంగాలలో నిష్ణాతులైన గురువులు పురస్కారానికి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తులను ఈనెల 25 లోపు అందజేయాలన్నారు. ఆఫీసు చిరునామా సర్వేజన సుఖినోభవంతు డోరు నెం.1-20-164, తిరుమల గిరి పోస్ట్, గోకుల్ నగర్, వెంకటాపురం, సికింద్రాబాద్ %-% 15 కు పంపాలన్నారు. ఇతర వివరములకు 9652347207లో సంప్రదించాలన్నారు.

## తొలి 5 సంతకాలతో ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్న సీఎం

**పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్**



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలిరోజే నారా చంద్రబాబునాయుడు మొదట 5 సంతకాలు ప్రజలకు మేలు చేసే వాటిపై చేశారని పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ శనివారం అన్నారు. ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ తన కార్యాలయంలో లబ్ధిదారులకు స్వీట్లు పంచిపెట్టారు. గుంటూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తనను భారీ మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా 1983లో తెలుగుదేశం పార్టీ పెట్టినప్పటి నాటికి మించి ఫలితాలు ఈరోజు రావడం జరిగింది అన్నారు. దానికి కారణం మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారు విడుదల చేసిన మేనిఫెస్టో మరియు మాతో జతకట్టిన జనసేన,బిజెపి పొత్తు ఇంతటి భారీ విజయానికి కారణమైందని అన్నారు. మా నాయకుడు ఎలక్షన్ ప్రచారంలో ఏదైతే చెప్పారో మేనిఫెస్టోలో ఉన్న పథకాల అంశాలన్నిటిని పరిగణలోకి తీసుకొని ప్రజలందరూ ఓట్లేసి గెలిపించడం జరిగింది అన్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం మా నాయకుడు ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చున్న వెంటనే మొదటి 5 సంతకాలు చేయడం జరిగిందని అన్నారు. మొదటి సంతకం మెగా డీఎస్సీ మీద చేయడం జరిగిందని అన్నారు. దాదాపు 16,347 ఉద్యోగాలు కల్పిస్తూ మొదటి జీవోను రిలీజ్ చేయడం జరిగిందని అన్నారు. రెండవ సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై చేశారన్నారు. గత కొంతకాలంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఏ చట్టం గురించి అయితే భయపడుతున్నారో ఆ చట్టాన్ని రద్దు చేస్తూ మా నాయకుడు రెండవ సంతకాన్ని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తూ మరో జీవోను విడుదల చేయడం జరిగిందని అన్నారు. 3వ సంతకంగా పేదవాడి ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ పునరుద్ధరణ పై చేయడం జరిగిందని అన్నారు. 4వ సంతకం పెన్షన్లు 3000 నుంచి 4000 పెంచుతూ జీవోను విడుదల చేయడం జరిగిందని అన్నారు. 5వ సంతకంగా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంపొందించే స్కిల్ సెన్సెక్స్ మీద చేయడం జరిగిందని, ఎన్నికల ప్రచారంలో ఏదైతే చెప్పారో ఆ పథకాలను అమలుపరిచి, ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయడం చాలా ఆనందాన్ని కలిగిస్తుందని అన్నారు. అదేవిధంగా ఎన్నికల ప్రచారంలో మా నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా త్రాగునీరు, సాగునీరు అందిస్తానని, అధ్వానంగా ఉన్న రోడ్లను బాగు చేస్తానని, గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ బాగు చేస్తానని అన్నారు. మనందరి ప్రభుత్వం ఏర్పడి రెండు రోజులే అయిందని నియోజకవర్గ పనులు ప్రారంభించాలంటే గత ప్రభుత్వంలో చేసిన అవినీతి అవకతవకలు సరిదిద్దుకొని పనులు ప్రారంభిస్తానని పేర్కొన్నారు.

### ఏడాదిలోగా ప్రభుత్వ పాఠశాలల్లో

# పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు



- విద్యావ్యవస్థలో మార్పులకు మంత్రి నారా లోకేష్ శ్రీకారం
- డ్రాపవుట్స్, మౌలికసదుపాయాలపై ఉన్నతాధికారులతో సమీక్ష
- ప్రభుత్వ ఇంటర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జులై 15 నాటికి పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బ్యాక్ పాక్ ఇవ్వాలని కీలక నిర్ణయం

**మంగళగిరి మేజర్ న్యూస్ :** ఏడాదిలోగా పాఠశాలల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలని రాష్ట్ర మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి లోకేష్ శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... కొత్తగా చేపట్టాల్సిన పనులతో పాటు గత ప్రభుత్వ హయాంలో అర్ధంతరంగా నిలిచిపోయిన ఫేజ్-2 పనులు, ఫేజ్-3 పనులన్నీ ఏడాదిలోగా పూర్తిచేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంపై అధికారులను ఆరా తీశారు. మధ్యాహ్న భోజనం రుచిగా, నాణ్యతతో ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదిక ఇవ్వాల్సిందిగా మధ్యాహ్నభోజన పథకం డైరక్టర్ అంబేద్కర్ కు లోకేష్ సూచించారు. పాఠశాలల్లో పారిశుధ్యం నిర్వహణకు సంబంధించి ఢిల్లీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, ఇతర రాష్ట్రాల్లో స్కూల్స్ శానిటేషన్ కు సంబంధించిన విధానాలను అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా గత ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటు పాఠశాలలకు మారిన విద్యార్థుల సంఖ్య, అందుకు గల కారణాలను విశ్లేషించి సమగ్ర నివేదిక ఇవ్వాలని సమగ్ర శిక్ష ఎస్పీడీని ఆదేశించారు. బడిలో చేరి మధ్యలో మానేసిన జనరల్ డ్రాప్ అవుట్స్ వివరాలు కూడా అందజేయాలని అన్నారు. ఆయా గ్రామాల్లో విద్యార్థులకు పాఠశాల ఎంత దూరంలో అందుబాటులో ఉంది అనే వివరాలతో నివేదిక రూపొందించాలని కోరారు. గత ఐదేళ్లలో ఎన్ని పాఠశాలలు మూతపడ్డాయి, అందుకు గల కారణాలను కూడా తెలియజేయాలని అన్నారు. దేశంలోనే బెస్ట్ లైబ్రరీ మోడల్ ఎక్కడ ఉందో తెలుసుకుని, సమీక్ష చేసి అందుకు సంబంధించిన నోట్ ను కూడా అందజేయాలని డైరెక్టర్ లైబ్రరీస్ ను ఆదేశించారు. బైజూస్ కంటెంట్, ఐఎఫ్ బి వినియోగం మీద సమగ్ర నోట్ ను సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సీబీఎస్ఈ పాఠశాలల మీద సమగ్ర నోట్ తో పాటు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోయే 82వేల మంది విద్యార్థులకు సంబంధించి ఏం చర్యలు తీసుకున్నారు, అదే విధంగా ఈ ఏడాది కాలంలో విద్యార్థులకు ఏ రకమైన శిక్షణ ఇవ్వాలో సమగ్ర నోట్ ఇవ్వాలని మంత్రి లోకేష్ చెప్పారు. స్టూడెంట్ కిట్ ను అందించడాన్ని ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని అన్నారు. ప్రభుత్వ ఇంటర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జులై 15 నాటికి పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బ్యాక్ పాక్ అందించాలని లోకేష్ ఆదేశించారు. గత ప్రభుత్వం ఇంటర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బ్యాక్ పాక్ ఇవ్వకపోవడం పట్ల లోకేష్ ఆశ్చర్యానికి గురయ్యారు. పాఠ్యపుస్తకాలు ఇవ్వకుండా విద్యార్థులు ఎలా చదువుతారని అధికారులతో అన్నారు. తక్షణమే పాఠ్యపుస్తకాల పంపిణీ కి ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. ఇంటర్ విద్యార్థుల కోసం ఈ నూతన విధానాన్ని అమలుచేయనున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో కొనుగోలు చేసి, మూలన పడేసిన సైకిళ్ల వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. ఇకపై ఉపాధ్యాయుల బదిలీలు పారదర్శకంగా జరుగుతాయని లోకేష్ గారు స్పష్టం చేశారు. గతంలో తమ ప్రభుత్వం అమలుచేసిన పారదర్శక విధానాలను మళ్లీ తీసుకువస్తామని చెప్పారు. అదేవిధంగా పూర్తిస్థాయిలో కేంద్ర నిధులను వినియోగించుకునే విధంగా తగిన ప్రణాళికలు తయారుచేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ సౌరభ్ గౌర్, స్కూల్ ఇన్ ఫ్రా కమిషనర్ భాస్కర్ కాటమనేని, స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ అంబేద్కర్, అడల్ట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీమతి నిధి మీనా, పబ్లిక్ లైబ్రరీస్ డైరెక్టర్ ప్రసన్న కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే నసీర్‌కు అభినందనలు తెలిపిన

## రవాణా శాఖ అధికారులు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గం స్థానిక పొన్నూరు రోడ్డు నందు గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన గుంటూరు జిల్లా రవాణా శాఖ కమిషనర్ షేక్ కరీమ్ , మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు గంగాధర్ ప్రసాద్ ,మల్లేశ్వరి, సౌజన్య నసీర్ నీ ఘనంగా సన్మానించి పుష్ప గుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.



## ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిద్ధమవుతున్న ప్రజా దర్బార్



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించేందుకు నారా లోకేష్ ఆధ్వర్యంలో సిద్ధమవుతున్న 'ప్రజా దర్బార్ 'తో దుగ్గిరాల మండలం లోని సమస్యలు తీరుతాయి.నే భావనను మండలంలోని దేశం పార్టీ నాయకులు కోరుకుంటున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో పోటీ చేసి ఓడినప్పటికీ ,సమస్యల. పరిష్కారం కోసం తన సొంత నిధులతో 29 సంక్షేమ కార్యక్రమాలను ,ప్రతిపక్షంలో ఉండి ప్రజలకు అందజేస్తూ, 20 24 ఎన్నికల్లో ఓడిన చోట గెలుపొందాలని పెద్ద సంకల్పంతో, పెద్ద మనసుతో మంగళగిరి నియోజకవర్గం నుండి పోటీ చేయడం జరిగింది .వైసిపి ప్రభుత్వం నిరంకుశ ధోరణులకుగా ను,నియోజకవర్గవైసిపీ పార్టీ మాజీ శాసనసభ్యులు కరకట్ట కమలహాసన్. తను తీసుకున్న దుర్మార్గమైన ధోరణులకు. వైసిపి ప్రజలు అలవాటు పడటంతో. విసుకు చెందిన నియోజకవర్గ ప్రజలమదిలో స్థానాన్ని పరిమితం చేసుకున్న నారా లోకేష్ అటువంటి అరాచక ప్రయత్నాలను, తన ప్రభుత్వంలో చేయనని మంగళగిరిని అభివృద్ధి చేయడమే తన విధిగా తెలియజేస్తూ, ఒడివడిగా అడుగులు వేస్తూ ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకుని రచ్చబండ ద్వారా గ్రామాల్లో అడుగు పెట్టి ,ఎవరు ఊహించిన విధంగా భారీ మెజార్టీతో విజయం పొందడం జరిగింది .నూతన ప్రభుత్వంలో మంత్రిగా స్థానం ను దక్కించుకున్న నారా లోకేష్ తన దృష్టికి వచ్చిన సమస్యలతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా దర్బారు సిద్ధం చేసుకోవడంతో ప్రజల నుండి హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని 18 గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రజా దర్బారు వేదిక ద్వారా చక్కటి పరిష్కార మార్గం దొరుకుతుందంటూ దుగ్గిరాల మండలంలోని దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు జై జై నారా లోకేష్ అంటూ జే జేలు పలుకుతున్నారు.

## 20 ఏళ్ల తర్వాత మాచర్ల నియోజకవర్గంలో

# రెప లాడిన టీడీపీ జెండా



మాచర్ల, మేజర్‌న్యూస్

ఉప్పొంగిన రెట్టింపు ఉత్సాహం, ఉవ్వెత్తున ఎగసిపడిన అభిమానం,గుండె నిండా ఆనందం, ఆకాశమంత సంతోషం ఇవన్నీ కలగలిపిఉన్న కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా తొలిసారి మాచర్ల నియోజకవర్గం ముఖద్వారమైన కారంపూడి మండలం పేట సన్నెగండ్ల గ్రామం ప్రధాన రహదారిలో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో మొదటిగా పూజలు నిర్వహించి శనివారం ర్యాలీ చేపట్టారు.ఈర్యాలీకి నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు, నాయకులు భారీగా చేరి బ్రహ్మారెడ్డికి ఘనస్వాగతం పలికారు.అక్కడి నుండి ప్రారంభమైన ర్యాలీ భారీ జన సందోహం మధ్య రాత్రి 7 గంటలకు మాచర్లకు చేరింది. ర్యాలీలో భాగంగా ఆయనకు గ్రామ గ్రామాన ప్రజలు ఆపి గజమాలలతో వారి వారి గ్రామాలకు స్వాగతం పలికారు. యువకుల కేరింతలు కార్యకర్తల కోలాహలం తో ర్యాలీ ముందుకు సాగింది.పల్నాడు జిల్లాలోనే 33318 ఓట్లు సాధించి అత్యధిక మెజారిటీతో గెలుపొందిన బ్రహ్మారెడ్డికి ప్రజలు నీరాజనాలు పలుకుతూ ఆయనకు ఘన స్వాగతం పలికారు.జై జేబీఆర్ జై జై జేబీఆర్ అనే నినాదాలతో విజయోత్సవ ర్యాలీ ఆద్యంతం మారుమ్రోగింది.



- జూలకంటి బ్రహ్మారెడ్డికి భారీ జన స్వాగతం
- గెలిచాక తొలిసారిగా నియోజకవర్గంలో అడుగుపెట్టిన బ్రహ్మారెడ్డి
- భారీ గజమాలలతో అడుగడుగునా బ్రహ్మారెడ్డికి ఘన స్వాగతం పలికిన ప్రజలు
- భారీ జన సందోహం మధ్య బ్రహ్మారెడ్డి విజయోత్సవ ర్యాలీ



## రాజధాని అభివృద్ధికి పక్కా ప్రణాళిక

**పురపాలక శాఖ మంత్రి: మంత్రి నారాయణ వెల్లడి**



గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో

అమరావతిని అత్యుత్తమ రాజధానిగా తీర్చిదిద్దుతామని పురపాలకశాఖ మంత్రి నారాయణ అన్నారు. రాజధాని అభివృద్ధిపై శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. “రాజధాని అభివృద్ధికి పక్కా ప్రణాళిక సిద్ధంగా ఉంది. రెండున్నరేళ్లలో నిర్మాణం పూర్తవుతుంది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. అమరావతి రాజధాని నిర్మాణానికి కేవలం 58 రోజుల్లోనే 34 వేల ఎకరాలను రైతులు అందజేశారు. కేవలం అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుపై నమ్మకంతోనే స్వచ్ఛందంగా రైతులు ముందుకొచ్చారు. గతంలో రూ.48వేల కోట్లతో రాజధాని ప్రాంతంలో అభివృద్ధి పనులకు టెండర్లు ఆహ్వానించాం. రూ.9వేల కోట్లతో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలు, రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర మౌలిక వసతులు కల్పించాం.అనేక భవన నిర్మాణాలు వివిధ దశల్లోనే నిలిచిపోయాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరోసారి రాజధానిని అభివృద్ధి చేసే బాధ్యతను నాపై ఉంచారు. ఆయన నమ్మకాన్ని నిలబెట్టేందుకు అహర్నిశలు శ్రమిస్తా. గత ప్రభుత్వం ప్రజలపై పన్నుల భారం మోపింది. చెత్తపన్నుతో సామాన్యులు బాగా ఇబ్బందులు పడ్డారు. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు అత్యాధునిక టెక్నాలజీతో 11 లక్షల టిడ్కో ఇళ్లు నిర్మించాం. వాటిని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. త్వరలోనే అన్ని సౌకర్యాలతో ఆ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు కృషి చేస్తాం” అని నారాయణ తెలిపారు.

## సీనియర్ జర్నలిస్ట్ కరిముల్లా జ్ఞాపకార్థం అన్నదానం

పొన్నూరు, మేజర్‌న్యూస్

కరీముల్లా మొదటి వర్ధంతి సందర్బంగా వారి కుమారుడు షైక్ నయీమ్ బాషా. కరీముల్లా మనవడు రిహన్ బాషా. మరియు వారి కుటుంబ సభ్యులు. స్థానిక మదరసా లో. మరియు రైల్వే స్టేషన్ దగ్గర పేదవారికి పలావు పాకెట్స్ పంచినారు. కరీముల్లా పేరు మీద మరెన్నో సేవ కార్యక్రమలు చేస్తామని వారి కుమారుడు నయీమ్ బాషా అన్నారు.

# మీతోనే మన నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం

దాచేపల్లి, మేజర్‌న్యూస్

దాచేపల్లి మండలం గ్రామాలపాడు గ్రామం నుండి నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు కృష్ణదేవరాయలు ను గురజాల శాసనసభ్యులు ఎరపతినేని శ్రీనివాసరావు ను కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు పిడుగురాళ్ల మాజీ జెడ్పిటిసి జంగా వెంకట కోటయ్య ఆధ్వర్యంలో భారీగా గ్రామం నుండి ఎస్సీలు బీసీలు భారీగా తరలి వెళ్లారు ఈ సందర్భంగా ఆయనను దృశ్యాలువా తో సన్మానించి పూలమాలలు వేసి సత్కరించారు. అనంతరం అభిమానులు మాట్లాడుతూ గురజాల నియోజకవర్గం అభివృద్ధి తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమవుతుందని గతంలో మారుమూల పల్లెటూర్లలో కూడా సిమెంట్ రోడ్లు వేసిన ఘనత యరపతినేని శ్రీనివాసరావుకి దక్కుతుందని వారు అన్నారు. యరపతినేని జంగా కలయిక నియోజకవర్గం అభివృద్ధి పరుగేనని నియోజకవర్గ ప్రజల అభిప్రాయం.గ్రామం నుంచి దాదాపు పది వాహనాలలో అభిమానులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జంగా సైదులు, ఊప్పుకొండలు, పోలే పెద్ద జానయ్య పెరుమాళ్ళ రామారావు, జంగా వీర సైదులు, చలవాది సాంబయ్య, బండి వెంకులు, మంచి గురువారావు విద్యా కమిటీ చైర్మన్ గన్నే సైదా సాహెబ్, రోళ్ళ హుస్సేన్, లంకమల్ల రాయుడు, వాసం అచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మాచర్ల నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా: జూలకంటి

మాచర్ల, మేజర్‌న్యూస్

2024 సార్వత్రిక ఎన్నికలలో కూటమి అభ్యర్థిగా భారీ విజయాన్ని కైవసం చేసుకున్న మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి శనివారం భారీ ర్యాలీతో మాచర్ల పట్టణానికి చేరుకున్నారు. అనంతరం బ్రహ్మానంద రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.... ఇంతటి ఘనవిజయాన్ని చేకూర్చిన నియోజకవర్గం ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.మాచర్ల నియోజకవర్గం లో ఘోర పరాజయం పాలైన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆరు నెలలు ఆగితే నేను ఏమిటో చూపిస్తా అని అంటున్నాడంట ,నువ్వు ఏమి చేయలేవు పిన్నెల్లి నీకు ఆరు నెలలు కాదు నీకు దమ్ముంటే ఇప్పుడే రా చూసుకుందాం అని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో అనేక ప్రభుత్వ శాఖలలో అవినీతులు జరిగాయని ఎంక్వయిరీ వేసి అందులో దోషులైన ఏ ఒక్కరిని విడిచి పెట్టేది లేదని జూలకంటి అన్నారు.ఈ రాష్ట్రానికి అభివృద్ధి కావాలి మా బిడ్డలకు భవిష్యత్తు కావాలి ఈ రాష్ట్రానికి సంక్షేమం కావాలి బానిస సంకెళ్ల నుండి బయట పడాలి అని ఒకే ఒక ఉద్దేశంతో ప్రజలు ఎన్డీఏ కూటమికి పట్టం కట్టారు అని అన్నారు.గత ఐదేళ్ల కాలంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం యువతని మోసం చేసింది




చంద్రబాబు నాయుడు గారు మొట్టమొదటి సంతకం మెగా డీఎస్సీ పై చేసి 16 వేల ఉద్యోగాలు యువతకు ఉద్యోగాలు ఇవ్వనుంది.భవిష్యత్తులో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఉంటే ల్యాండ్ టైటిలింగ్ పేరుతో ప్రజల ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు తీసుకువచ్చే దుర్మార్గపు ఆలోచనతో ఉం ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేస్తాము అని అన్నారు.మూడు వేల రూపాయల పెన్షన్ ని నాలుగు వేల రూపాయలకు తీసుకొని ఘనత తెలుగుదేశం ప్రభుత్వాన్ని ది అన్నారు. ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గంలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా పూర్తి చేస్తామని అన్నారు. ముఖ్యంగా మాచర్ల నియోజకవర్గం సంబంధించి వరికపూడిసెల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఒక రెండు సంవత్సరాల కాలంలోనే పూర్తి చేసి సాగునీరు అందిస్తామన్నారు. బుగ్గ వాగు వాటర్ గ్రిడ్ పథకం ద్వారా మాచర్ల పట్టణానికి తాగునీరు అందించి ప్రజల దాహార్తిని తీరుస్తామని అన్నారు.

# వామపక్షాల రౌండ్ టేబుల్ సమావేశం



వినుకొండ, మేజర్‌న్యూస్

పట్టణంలోని సీపీఐ ఎంఎల్ లేబరేషన్ ఆఫీసులో బహుజన డెమోక్రటిక్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు, వామపక్షాలు కలిపి శనివారం ఏఐసీసీటియు కార్యదర్శి ఎస్కె ఫిరోజ్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఎన్నికల అనంతరం నియోజకవర్గంలో జరిగిన పరిణామాలపై ఈ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈసమావేశానికి ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా కిసాన్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు తోట ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల అనంతరం వినుకొండ నియోజకవర్గం లో కొన్ని గ్రామాలలో దళితులు,బీసీలు, ఎస్టీలుపై దాడులు జరిగాయని ఈదాడులను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు.ఈ నియోజకవర్గంలో లక్ష మంది పైగా పాలకవర్గానికి వ్యతిరేకంగా ఓట్లు వేసి నటువంటి పరిస్థితి ఉందని, మన రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులో భాగంగా ఎవరికి ఇష్టం వచ్చిన పార్టీకి వారు ఓటు వేసుకోవచ్చునన్నారు.కానీ మీరు ఫలానా పార్టీకి ఓటేశారని మా పార్టీకి ఓటు వేయలేదని చెప్పి దాడులు చేయటం అనేది సరైన పద్ధతి కాదు అన్నారు. గతంలో కూడా ఇలాంటి పోకడల్ని కొనసాగించినటువంటి వైసీపీ ప్రభుత్వానికి ఈఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు.మరల ఈనాటి పాలకవర్గాలు అదే తప్పుచేస్తే మీకు అదే గతి పడుతుందని హెచ్చరించారు.ఈ నియోజకవర్గంలో సమర్ధవంతమైన ప్రతిపక్ష పార్టీ లేదని ఇకనుంచి సీపీఐ ఎంఎల్ లేబరేషన్ పార్టీ పేదల పక్షాన, అనగారిన వర్గాలు తరఫున ప్రశ్నిస్తూ పేదవర్గాలన్నిటిని ఐక్యపరిచి ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని, ఇప్పటికైనా పాలకవర్గాలు గమనించి ఈ దాడులను ఆపాలని కోరారు.అలా కాకుండా దాడులు కొనసాగితే ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ నియోజకవర్గంలో అగ్రకులాల వాళ్ళు వారికి నచ్చిన పార్టీలకు ఓటేస్తే వారి పైన ఎందుకు దాడులు చేయలేదని కేవలం దళితులు ఎస్టీ,ఎస్సీ,బీసీలు మైనార్టీల పైన దాడులు చేయడమేంటని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అన్ని పార్టీలని ప్రజా సంఘాలు కలుపుకొని బహుజన డెమొక్రటిక్ ఫ్రంట్ ని మరింత విస్తృత పరిచి పేదలకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు రెడ్డి బోయిన ప్రసన్న మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో శాంత భద్రతలకు అగాతం కలగకుండా చూడాలని,ఓటు వేయలేదని కారణంతో దళితులపై దాడులు చేయటము సరైన పద్ధతి కాదని,దాడులు జరిగిన గ్రామాన్ని ఒక కమిటీ వెళ్లి విచారించి ఆ నివేదికని ప్రభుత్వానికి తెలియపరిచి ఈ ఫ్రంట్ తరఫున వినుకొండలో పెద్ద సమావేశం ఏర్పాటు చేసి కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు.సిపిఎం పార్టీ నాయకులు మోహన్ చెందు మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో ఇలాంటి ఘటనలు జరగడం చాల బాధాకరం అన్నారు.ముందు ముందు ఇటువంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవలసిన బాధ్యత అధికారపార్టీ ఎమ్మెల్యేది, పోలీసుల వస్తది అని ఆయన తెలియజేశారు. మీరు ఇరువురు మెత్తగా వైఖరి నిర్వహిస్తేఇంతకన్నా ఎక్కువ దాడులు జరిగే అవకాశం ఇప్పటికైనా సంభందిత అధికారులు గ్రామాల్లో శాంతిభద్రతలుభంగం కలుగకుండా నిరంతరనిఘా ఏర్పాటు చేయాలన్నారు.అనంతరం బహుజన డెమొక్రటిక్ ఫ్రంట్15 మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో కార్మిక నాయకులు పొల్లపాటి భాస్కర్,సంగం ప్రసాద్,మునగపాటి ప్రసాద్, ధూపాటి నాని,కామా వెంకటేశ్వర్లు,చిన్న కృష్ణయ్య,ఎస్కే బాబు,సిబ్బంది,ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు చిత్రపతానికి పాలాభిషేకం



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు తన రెండవ సంతకంను ల్యాండ్ టైటిల్ంగ్ యాక్ట ను రద్దు చేస్తూ సంతకం చేసి ప్రజల ఆస్తుల కు భద్రత కల్పించిన సందర్భంగా సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం సభ్యులు రాష్ట్ర పార్టీ కార్యదర్శి చౌట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి క్షిరాభిషేకం చేసి స్వీట్స్ పంచి తమ హర్షం వ్యక్తం చేశారు.స్థానిక శాసన సభ్యులు పెద్దలు కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జవ్వాజి రామమోహన్ రావు, పోతుగంటి కోటేశ్వరరావు, దివ్వెల శ్రీనివాసరావు, దేవతి శివప్రసాదరావు, దుపగుంట్ల జానకి రామారవు, త్రిపుర మల్లు వెంకటేశ్వర్లు, వనమా శివ నాగేశ్వరరావు, నోముల రమణ, అన్నం బాల సుబ్రహ్మణ్యం,బచ్చు కొండలు, పోతుగంటి నరసి ంహా రావు, మద్ది వెంకటేశ్వర్లు, దేవరపల్లి కాశీ తదితరులు పాల్గొన్నారు.

## కూటమికి మద్దతుగా మొక్కులు తీర్చుకున్న కార్యకర్తలు



బొల్లాపల్లి, మేజర్‌న్యూస్

రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, శాసనసభ్యుడిగా జీవి ఆంజనేయులు గెలిసిన సందర్భంగా రామాపురం నుంచి కోటప్పకొండ వరకు గ్రామ తెలుగుదేశంపార్టీ మైనార్టీ నాయకులు,కార్యకర్తలు శనివారం పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని మేము మొక్కులు మొక్కమన్నారు.మొక్కిన ప్రకారము చంద్రబాబు ముఖ్యమంత్రిగా,ఆంజనేయులు శాసనసభ్యులుగా భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా ముక్కులు తీర్చుకునేందుకు గ్రామస్తులందరూ కలిసి బయలుదేరి త్రికోటేశ్వరుని సన్నిధికి వెలుచున్నామన్నారు. పాదయాత్రలో పల్నాడు ముస్లిం మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ సైదు హుస్సేన్,కార్యకర్తలు షేక్ హుస్సేన్ షేక్ ఖాసిం వలి,షేక్ సిలార్,షేక్ సైదా తదితరులు ఉన్నారు.

## హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకి జాబ్ మేళా



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్

పట్టణంలోని హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు టీచర్స్ మస్తాన్ ఐటిఐ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహించారు. ఈకార్యక్రమంలో 210 మంది నిరుద్యోగ యువత హాజరయ్యారు.కేఎల్ యూనివర్సిటీ అసోసియేట్ డీన్ మరియు ఉమెన్ డెవలప్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ రూత్ రమ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత దేశ సంపద అని, చదువుకున్న ప్రతి వ్యక్తి తన చదువును సార్థకం చేసుకునే క్రమంలో సంపాదన అనేది ఎంతో ముఖ్యమైనదని అన్నారు.చదువు జీవితానికి ఒక మార్గంలా పనిచేస్తుందని, యువత సమయాన్ని చదువుకున్న చదువుని సక్రమంగా ఉపయోగించుకున్నప్పుడు ఉన్నతమైన స్థితిని పొందవచ్చునని అన్నారు. మరొక అతిథి స్కాలర్స్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ ఇమ్మానుయేలు మాట్లాడుతూ చిన్ననాటి నుంచి చదువుపట్ల మక్కువ కలిగి తక్కువ సమయంలో స్థిరపడినప్పుడు భవిష్యత్తు ఎంతో బాగుంటుందని దాని ద్వారా కుటుంబానికి సమాజానికి ఎంతో ఉపయోగ పడవచ్చునని అన్నారు. ముందుగా యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమానికి హెల్ప్ ఫౌండేషన్ అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు అధ్యక్షత వహించారు. 12 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం జరిగింది. గుంటూరు జిల్లా హెల్ప్ ఫౌండేషన్ మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు సౌజన్య , ఉమ్మడి గుంటూరు జిల్లా హెల్ప్ ఫౌండేషన్ అధ్యక్షులు సురేష్ , ఫౌండేషన్ సభ్యులు బాబి, నర్మద టీచర్స్ మస్తాన్ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోవులను వధిస్తే కఠిన చర్యలు: తోట కృష్ణవేణి



వినుకొండ, మేజర్‌న్యూస్

ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకునే బక్రీదు పర్వదినం సందర్భముగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గోవులను వధించటం నిషిద్ధమని మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి శనివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.పండగ సమయాల్లోనే కాకుండా ఏ రోజులోనైనా ఆవులను,గర్భం దాల్చిన ఆవులను,దూడలను,ఉపయోగకరమైన ఇతర పశువులను వధించుటకు అనుమతించకూడదని సుప్రీమ్ కోర్టు స్పష్టంగా తీర్పు యిచ్చియున్నాది.ఈ సందర్భంగా వినుకొండ పురపాలక సంఘ పరిధిలోని మసీదు మత పెద్దలకు,అన్ని మాంస వ్యాపారస్తులకు తెలియజేమనది ఏమనగా 17వ తారీఖున అనగా బక్రీదు పర్వదిన సందర్భముగా ఆవులను మరియు గర్భం దాల్చిన ఆవులను,దూడలను,ఉపయోగకరమైన ఇతర పశువులను వధించరాదని మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు.చట్టాన్ని ఉల్లంఘించిన అట్టి వారి పై పురపాలక చట్టం 1965 సెక్షన్ ప్రకారం తగు చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనది.

## మాజీ క్రీడా శాఖ మంత్రి రోజాపై వెంటనే చర్యలు తీసుకోవాలి



వినుకొండ, మేజర్‌న్యూస్

గత ప్రభుత్వం హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఆడదాం ఆంధ్ర కార్యక్రమాలలో ఆంధ్రప్రదేశ్ మాజీ క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజా,ఆంధ్ర రాష్ట్ర శాప్ క్రీడా శాఖ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఇరువురుపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జాతీయ స్థాయి క్రీడాకారుడు కోమటికుంట శ్రీహరి శనివారం ఒక ప్రకటన ద్వారా తెలి యజేశారు.క్రీడాకారులకు రావలసిన డబ్బులు ఇవ్వకుండా, నాసిరకమైన క్రీడా పరికరాలు పంపిణీ చేసి,క్రీడాకారుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రవర్తించార న్నారు.క్రీడాకారులను నష్టపరిచిన వీరిద్దరిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా సభ్యులు, జాతీయ స్థాయి క్రీడాకారుడు శ్రీహరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రబాబు నాయుడు



గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పదవీ స్వీకారం చేపట్టిన వెంటనే రాష్ట్ర ప్రజలకు తోడ్పడే ఐదు పథకాల ఫైల్స్ పై సంతకాలు చేయడ0 పట్ల జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి హర్షం ప్రకటించారు. మెగా డీఎస్సీ తో దాదాపు 16,350 ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయడం, రైతులకు నష్టం కలిగించే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయడం, వృద్ధులకు పెన్షన్ ను నాలుగు వేలకు పెంచడం, అన్న క్యాంటీన్ లను పునరుద్ధరిం చడం, స్కిల్ సెన్సస్ ద్వారా నైపుణ్యాలను పెంపొందించడం లాంటి పథకాలు కోట్లాది ప్రజల జీవన ప్రమాణ స్థాయిని పెంపొందిస్తాయని తెలిపారు. చట్టబద్ధంగా, రాజ్యాం గబద్ధంగా వ్యవహరించని, అవినీతిని ప్రోత్సహించిన ఐఏయస్, ఐపియస్, ఐఫ్ఎస్ అధికారులను, జిల్లా, మండల అధికారులపై చట్టబద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్ లో ఏ అధికారి అయినా ఇలాంటి తప్పులు చేయడానికి భయపడే విధంగా చర్యలు వుండాలన్నారు. చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా వ్యవహరి స్తున్న అధికారులను ప్రోత్సహించాలని, గౌరవించాలని వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# పరిశోధనలు చేస్తేనే ఉజ్వల భవిత




గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో

గణిత రంగంలో పరిశోధనలు చేసిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ సీ.శాస్త్రి తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేథమ్యాటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ విభాగం ఆధ్వర్యంలో " ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ మేథమ్యాటిక్స్ అండ్ సైంటిఫిక్ కంప్యూటింగ్" అనే అంశంపై మూడు రోజుల పాటు హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌ను శనివారం వైభవంగా ముగించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ సీ.శాస్త్రి మాట్లాడుతూ విభిన్న వర్గాల వినియోగదారులు, వారి అభిరుచులు, వారి అవసరాలను గుర్తించే క్రమంలో సమాచారాన్ని సేకరించడం... వాటిని క్రోడీకరించి వర్గీకరిస్తేనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలిపారు. మేథమేటిక్స్, స్టాటిస్టిక్స్ రంగాలలో పరిశోధనలు పెరిగినట్లైతే మానవాళికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు. దీనిపై యువత దృష్టి సారించాలన్నారు. కార్యక్రమానికి ఆన్‌లైన్‌లో ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్‌లోని నోవార్టిస్ కంపెనీ డేటా అనలిస్ట్ డాక్టర్ ఎం.వేణుగోపాల రావ్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులు వారి బ్రాంచిలకు సంబంధించిన సబ్జెక్టుల పైనేకాకుండా ప్రాథమిక సైన్స్, మేథమేటిక్స్ విషయాలపై అవగాహనతో ఉంటే ఎంతో మంచిదని తెలిపారు. భవిష్యత్తులో ఈ విజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని సూచించా రు. మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్, ప్రాబబిలిటీ వంటి స్పెషలైజేషన్లు చదివి స్టాటిస్టికల్ అనాలిసిస్ సిస్టమ్, హడూప్ వంటి తదితర సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్‌లలో శిక్షణ పొందితే డేటా సైంటిస్ట్ నైపుణ్యాలు సొంతం చేసుకోవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేసారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మూడు రోజుల ఆడ శిశువును వదిలి వెళ్ళిన గుర్తు తెలియని వ్యక్తులు



మాచర్ల, మేజర్‌న్యూస్ మాచర్ల మండలంలోని నాగార్జునసాగర్ మేరీ మాత చర్చి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు మూడు రోజుల పసికందును వదిలి వెళ్ళిన ఘటన శుక్రవారం రాత్రి చోటు విజయపురి సౌత్ లోని సాగర్ మాత దేవాలయం ముందు శుక్రవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో చూసిన అక్కడి వ్యక్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఈ విషయాన్ని విజయపురి సౌత్ పోలీసులు అక్కడి అంగన్వాడి కార్యకర్తలకు తెలియజేశారు. ఈ విషయాన్ని అంగన్వాడి కార్యకర్తలు ఐసిడి ఎస్ సిడివి ఓ సరళకు తెలపగా పోలీసు సహాయంతో ఆ శిశువును శుక్రవారంరాత్రి ఒంటిగంట ప్రాంతంలో మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువచ్చారు. అయితే శిశువు ఆరోగ్యం గానే ఉందని కుడి కన్ను మూసుకుపోయి ఉండడంతో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తున్నామని మాచర్ల ప్రభుత్వ పిడియాట్రిక్ వైద్యులు డాక్టర్ యం వివేక్ రెడ్డి తెలి పారు.

**శిశువును శిశు గృహ కు చేరుస్తాం: చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రశాంత్**

నాగార్జునసాగర్ మేరీ మాత దేవాలయం వద్ద వదిలి వెళ్ళిన ఆడ శిశువును గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స అనంతరం నరసరావుపేటలోని శిశు గృహకు చేరుస్తామని చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వై ప్రశాంత్ తెలిపారు. అక్కడ అనాద పిల్లలను అధికారుల పర్యవేక్షణలో ఉంచుతారని ఎవరైనా దత్తత తీసుకోవాలని అనుకుంటే చట్టపరంగా వారికి ఇస్తామని అన్నారు. ఈ శిశువుకు సంబంధించిన వారు బంధువులు కానీ లేదా కుటుంబ సభ్యులు వస్తే వారి కైనా ఇస్తామని తెలిపారు.

తీర్పు 2024

# పార్లమెంట్ ఎన్నికలు-ప్రధానాంశాలు

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఎన్నికల క్రతువు ముగిసింది. దేశంలోని మొత్తం 543 లోక్‌సభ స్థానాలకు మొత్తం 7 దశలలో ఎన్నికలు జరిగాయి. అధికార బీజేపీ కూటమి 292 సీట్లు, కాంగ్రెస్ నేతృత్వంలో ఇండియా కూటమి 234 సీట్లు సాధించగా మిగిలిన పార్టీలు 17 సీట్లు సాధించాయి. 2014, 2019 ఎన్నికల్లో గెలిచిన బీజేపీ ఈ సారి మళ్లీ అధికారంతో హాట్రిక్ సాధించింది. ఎన్నికల ప్రక్రియలో ముఖ్య వివరాలు తెలుసుకుందాం..

- లోక్‌సభ ఎన్నికలు ముగియడంతో సీఈసీ రాజీవ్ కుమార్, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు రాష్ట్రపతిని కలిసి 18వ లోక్‌సభకు ఎన్నికైన ఎంపీల వివరాలను సమర్పించారు.
- లోక్‌సభ ఎన్నికలు మొత్తం 7 దశలలో జరిగాయి. తొలి ఆరు దశలలో వరుసగా 66.14, 66.71, 65.68, 69.16, 62.2, 63.36 శాతాల పోలింగ్ నమోదైంది. ఏడవ దశలో 62 శాతం పోలింగ్ నమోదైంది.
- ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర మంత్రివర్గం సమావేశమై.. జూన్ 16 వరకు గడువు ఉన్న ఈ లోక్‌సభను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకొని రాష్ట్రపతికి సిఫార్సు చేసింది. ఈ సిఫార్సుకు రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో 17వ లోక్‌సభ రద్దయ్యింది.

**ఎంపీలపై క్రిమినల్ కేసులు**

- లోక్‌సభ ఎన్నికల్లో ఎన్నికైన 543 మంది ఎంపీల్లో.. సుమారు 46 శాతం మందిపై అంటే దాదాపు 251 మంది ఎంపీలపై క్రిమినల్ కేసులు నమోదు అయి ఉన్నాయి. దీంట్లో 27 మంది దోషులుగా ఉన్నారని. అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్(ఏడీఆర్) సంస్థ తెలిపింది. 2014లో 185 మంది, 2004లో 125 మంది, 2009లో 162 మంది, తమపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు వెల్లడించారు. బీజేపీ పార్టీలో 94 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. 99 సీట్లు గెలిచిన కాంగ్రెస్‌లో 49 శాతం మందిపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఏడీఆర్ తెలిపింది. 37 సీట్లు గెలిచిన ఎస్పీలో 21 మందిపై క్రిమినల్ ఆరోపణలు ఉన్నాయి.

**తొలిసారి 280 మంది ఎంపీలుగా ఎన్నిక**

- 2024 ఎన్నికల్లో తొలిసారి 280 మంది ఎంపీలుగా ఎన్నికయ్యారు. 2019లో ఆ సంఖ్య 267గా ఉంది.

**స్వతంత్ర అభ్యర్థుల ప్రాబల్యం తగ్గుతోంది**

- పార్లమెంట్‌లో స్వతంత్ర అభ్యర్థుల ప్రాబల్యం ఏడాదికేడాది తగ్గుతూ వస్తోంది. ఈ ఎన్నికల్లో కేవలం ఏడుగురు మాత్రమే గెలిచారు.

**78 మంది మహిళా అభ్యర్థులు...**

- 2024 లోక్‌సభ ఎన్నికల్లో 797 మంది మహిళలు పోటీ చేశారు. 73 మంది గెలుపొందారు. 2019లో 78 మంది మహిళా అభ్యర్థులు గెలు పొందారు.

**ఎక్కువ మెజారిటీ**

- ఇండోర్‌లో శంకర్‌లల్వానికి 11.75 లక్షల ఓట్లు మెజారిటీ లభించింది.
- అసోంలో దుబ్రి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి రకిబుల్ హుస్సేన్ 10.12 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

**తక్కువ మెజారిటీ**

- మహారాష్ట్రలోని ముంబయి నార్త్‌వెస్ట్ లోక్‌సభ స్థానం నుంచి 48 ఓట్ల తేడాతో ఏక్‌నాథ్ షిండే వర్గానికి



చెందిన రవీంద్ర దత్తారామ్ విజయం సాధించారు.

**93శాతం మంది కోటీశ్వరులే....**

- సార్వత్రిక ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థుల్లో 93శాతం మంది కోటీశ్వరులేనని 'అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్' (ఏడీఆర్) తెలిపింది. గత ఎంపీల్లో 475 మంది మిలియనీర్లు ఉండగా, వీరి సంఖ్య ఈసారి 504కు పెరిగిందని వెల్లడించింది. ధనిక ఎంపీల్లో గుంటూరు టీడీపీ అభ్యర్థి చంద్రశేఖర్ పెమ్మసాని రూ.5,705 కోట్లతో మొదటి స్థానంలో ఉండగా, చేవెళ్ల బీజేపీ అభ్యర్థి విశ్వేశ్వర్‌రెడ్డి రూ.4,568 కోట్ల ఆస్తులతో రెండో స్థానంలో ఉన్నారని తెలిపింది.

**ఓట్ల శాతం-సీట్ల సంఖ్య మధ్య తేడా...**

- తాజా లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా ప్రభుత్వం ఏర్పాటుచేసే స్థాయిలో సీట్లను సాధించలేకపోయింది. 2019లో 303 సీట్లు సాధించిన ఈ పార్టీ ఈసారి 240 సీట్ల వద్దనే ఆగిపోయింది. అంటే గతంలో కన్నా 63 సీట్లు తగ్గాయి. అయితే ఓట్లపరంగా చూస్తే ఈ తేడా చాలా స్వల్పంగా ఉన్నది. 2019 ఎన్నికల్లో బీజేపీ 37.7 శాతం ఓట్లు పొందగా, ఈసారి 36.56 శాతం ఓట్లు సాధించింది. అంటే కేవలం 1.20 శాతం ఓట్లు మాత్రమే తగ్గాయి.
- దక్షిణాదిన ఆ పార్టీ ఓటింగ్ శాతాన్ని పెంచుకున్నప్పటికీ ఆశించిన స్థాయిలో సీట్లు పెరగలేదు. ఉదాహరణకు తమిళనాడులో ఓట్ల శాతం 10 శాతానికి పెరిగినా, ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది.

**ఇద్దరు నేరస్తులు జైలు నుంచీ గెలుపు...**

- జమ్మూ కశ్మీర్‌లోని బారాముల్లా నుంచి ఉగ్ర నిధుల కేసు నిందితుడు ఇంజినీర్ రషీద్ లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందాడు. జమ్ము కశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు ఒమర్ అబ్దుల్లాపై 2లక్షల 41వేల 42ఓట్ల మెజార్టీతో జయకేతనం ఎగరేశాడు. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్ర కార్యకలాపాలకు నిధులు సమకూర్చారన్న అభియోగాలపై 2019 ఆగస్టులో రషీద్‌ను అరెస్ట్ చేశారు. తాజా ఎన్నికల్లో బారాముల్లా స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఏకంగా మాజీ సీఎంనే ఓడించాడు.
- పంజాబ్‌లోలోని ఖదూర్ సాహిబ్ లోక్‌సభ స్థానం నుంచి వేర్పాటువాది అమృతపాల్ సింగ్ గెలుపొందారు. ప్రస్తుతం అసోంలోని దిబ్రూగఢ్ జైలులో ఉన్న ఆయన స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగారు. కాంగ్రెస్ అభ్యర్థి కుల్బీర్ సింగ్ జీరాపై లక్షా 97వేల 120ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అమృత్‌సర్ జిల్లా అజ్‌నాలా పోలీసులపై దాడి కేసులో 'వారిస్ పంజాబ్ దే' నాయకుడు, వేర్పాటువాది అమృత్‌పాల్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగింది. జాతీయ భద్రతా చట్టం కింద 2023 ఏప్రిల్‌లో పోలీసులు ఆయన్ను అరెస్టు చేశారు. అప్పటి నుంచి అస్సాంలోని దిబ్రూగఢ్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నారు.

**25 సంవత్సరాలకే గెలుపు...**


- బీహార్‌లోని సమస్తీపూర్ నియోజకవర్గం నుండి శాంభవి చౌదరి లోక్‌జనశక్తి పార్టీ నుండి 25 సంవత్సరాలకే లోక్‌సభకు ఎన్నికయ్యారు.

**నోటాకు రెండు లక్షల ఓట్లు...**

- మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ లోక్‌సభ నియోజకవర్గంలో నోటాకు 2,18,674 ఓట్లు పోలయ్యాయి.


**అంచనా తప్పిన ఎగ్జిట్ పోల్స్**

- దేశవ్యాప్తంగా ఎగ్జిట్ పోల్స్ అన్నీ ఎన్డీయేకే అధికారం దక్కుతుందని, బీజేపీ కూటమి 350కిపైగా స్థానాల్లో విజయం సాధించి మళ్లీ మూడోసారి అధికారం చేపడతుందని జోస్యం చెప్పాయి. బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌ను మించి బీజేపీ సీట్లు గెల్చుకుంటుందని, ఉత్తర్‌ప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్‌లో బీజేపీ తన ఆధిపత్యాన్ని నిరూపించుకుంటుందని చెప్పిన జోస్యాలు అంచనా తప్పాయి.




జూన్ 9న ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో ప్రధాన మంత్రితోపాటు 71 మంది కేంద్ర మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరిలో తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురికి చోటు దక్కింది. తెలంగాణ నుంచి జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ (కరీంనగర్ ఎంపీ), ఆంధ్రప్రదేశ్ నుంచి కింజరపు రాంమోహన్ నాయుడు, పెమ్మసాని చంద్ర శేఖర్ (తెలుగుదేశం), బీజేపీ నరసాపురం ఎంపీ భూపతిరాజు శ్రీనివాస వర్మ కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

# ప్రజలకు మేలైన సేవలు అందించే భాగ్యం కలిగింది



ప్రజల సమస్యలు స్వయంగా చూశాను

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, తాగు నీరు అందించడంపై ప్రత్యేక దృష్టి

**ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెల్లడి - ఆహార భద్రతపై ప్రత్యేక దృష్టి పెడతాం**

**అటవీ సంపదను కాపాడుదాం - గ్రామాల్లో సమస్యలను కళ్ళారా చూశాను**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా నేను నిర్వర్తించబోయే శాఖలు నా మనసుకు, జనసేన మూల సిద్ధాంతాలకు చాలా దగ్గరగా ఉన్నాయని ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు. ఈ బాధ్యతలు సంతోషం కలిగిస్తున్నాయన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అటవీ, శాస్త్ర సాంకేతిక.. ఈ శాఖలన్నీ ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడేవని ప్రభుత్వాన్ని ప్రజల దగ్గరకు చేర్చేవిగా నేను భావిస్తున్నాను. 2008 నుంచి ప్రత్యక్ష రాజకీయాలలో ఉన్న నేను ఉభయ తెలుగు రాష్ట్రాలలో విస్తృతంగా పర్యటించి అనేక సమస్యలు తెలుసుకున్న అని చెప్పారు. 2019 ఎన్నికలకు ముందు ప్రజా పోరాట యాత్రను ప్రజల సమస్యల అవగాహన, మౌలిక సదుపాయాల కల్పనపై అధ్యయనం కోసమే తలపెట్టాను. చాలా లోతుగా ఆనాడు స్వయంగా పరిశీలన జరిపాను. ముఖ్యంగా రాష్ట్రంలోని ప్రతీ ప్రాంత సమస్యలపై బలమైన అవగాహన ఏర్పడింది

**గ్రామాల్లో సమస్యలు కళ్ళారా చూశాను**

విశాఖ మన్యంలో పర్యటిస్తున్నపుడు కురిడి అనే గిరిజన గ్రామానికి వెళ్ళాను. ఆ గ్రామ ఆడపడుచులు గుక్కెడు నీళ్ళ కోసం తాము పడుతున్న అవస్థలను చెబుతూ, అక్కడి బావిలో కలుషితమైపోయిన నీటిని చూపించారు. ఆ ప్రాంతంలోనే తోటవలస గ్రామానికి వెళ్లినప్పుడు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఆ ఊరివాళ్ళు వివరించారు. గోదావరి జిల్లాలకు వెళ్లినప్పుడు పలు మత్స్యకార గ్రామాలవాసులు తాగు నీటి కోసం ఎన్ని ప్రయాసలుపడుతున్నామో చెప్పారు. గ్రామీణ అభివృద్ధి - దేశాభివృద్ధి అనే నినాదం నామమాత్రంగా మిగిలిపోవడాన్ని గమనించాను. గుక్కెడు మంచి నీరు కోసం మైళ్ళ దూరం వెళ్లి ప్రయాసతో బిందెడు నీరు తెచ్చుకుంటున్న ఆడపడుచుల అవస్థలు చూసాను. కాలుష్యమయమైన జల వనరులనే తాగు నీరుగా తప్పని పరిస్థితులలో వాడుకుంటున్న పల్లెవాసులను గమనించాను. గతేడాది గ్రామ సర్పంచులతో జనసేన కేంద్ర కార్యాలయంలో చర్చాగోష్టి నిర్వహించాము. పార్టీలకు అతీతంగా వందలమంది సర్పంచులు పాల్గొన్నారు. నాటి రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల నిధులను ఏ విధంగా మళ్లించేసిందీ వివరిస్తూ తాము నిధులు, అధికారాలు లేక ఏ విధంగా చేష్టలుడిగిపోయి ఉన్నామో చెప్పారు. స్థానిక సంస్థల చట్టాలు, విధులు, నిధుల వినియోగంపై సాధికారత కలిగిన చెల్లప్ప , డా.ఈడిగ వెంకటేష్ లాంటి మేధావులు, ఆచార్యులతో కూడా ఆ రోజు చర్చించామని చెప్పారు. ఉపాధి హామీ నిధులను సద్వినియోగం చేసుకోవడం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జల్ జీవన్ మిషన్ ద్వారా పల్లెలకు రక్షిత తాగు నీరు అందించి ప్రజల దాహార్తి తీర్చేందుకు కృషి చేస్తానన్నారు.

**పర్యావరణం పార్టీ సిద్ధాంతాల్లో భాగం**

'పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం' అనేది జనసేన మూల సిద్ధాంతాల్లో ఒకటి అని ప్రతి ఒక్కరికీ తెలుసు. ఒక పక్క పారిశ్రామిక అభివృద్ధి వేగంగా జరగాలి. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా అందాలి అని నేను గట్టిగా కోరుకుంటున్నాను. అయితే ఆ అభివృద్ధి పర్యావరణానికి హితంగా జరగాలి. ఆధునిక సాంకేతికత మేళవించిన సురక్షితమైన పారిశ్రామిక అభివృద్ధి ఈ సమాజానికి అవసరం. విశాఖ ఎల్.జి. పాలిమర్స్ ప్రమాదాన్ని మనం ఏనాడూ మరచిపోలేము. ప్రజల ఆరోగ్యాలను హరించివేయకుండా పరిశ్రమలు ఆధునిక సాంకేతికను అందిపుచ్చుకునేలా పరిశ్రమలు ముందుకు వెళ్ళడానికి చేయూతనిస్తాము. భూ తాపాన్ని తగ్గించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న ప్రయత్నాలకు బాసటగా నిలుస్తామని చెప్పారు.. గ్రీన్ ఎనర్జీని ఉపయోగించుకునేలా పరిశ్రమలను ప్రోత్సహిస్తామన్నారు.

**అటవీ సంపదను కాపాడుకుందాం**

వృక్షో రక్షతి రక్షితః అనే సూక్తి నా మదిలో ఎప్పుడూ మారుమోగుతుంటుంది. ఒక్క వృక్షాన్ని రక్షించుకుంటేనే మానవ కోటికి ఎంతో మేలు కలుగుతున్నప్పుడు.. మరి లక్షలాది వృక్షాలను తన గర్భాన నిలుపుకున్న అడవి తల్లిని కంటికి రెప్పలా కాపాడుకుంటే ఎంతో మేలు కలుగుతుంది. అడవుల విధ్వంసమే కరువు కాటకాలకు హేతువు. అటువంటి అడవులను కంటికి రెప్పలా కాపాడతాము. ఎర్రచందనం, అటవీ సంపద అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపుతాము. అడవుల వినాశనానికి పాల్పడినా, ప్రయత్నించినా ఎంతటి వారైనా సరే కటకటాల వెనక్కు వెళ్ళవలసిందే. సామాజిక వనాలను పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. తీర ప్రాంతాల్లో మడ అడవుల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉంది. శాస్త్ర, సాంకేతిక విభాగాలు మానవాళి శ్రేయస్సుకు, లోక కళ్యాణానికి అత్యంత అవశ్యం.

**ప్రజా పంపిణీ, ఆహార భద్రతపై ప్రత్యేక దృష్టి**

అదే విధంగా జనసేన పార్టీ నుంచి మంత్రులుగా బాధ్యతలు నిర్వర్తించబోయే నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కు ప్రజా ప్రయోజనం కలిగిన, అభివృద్ధి సంబంధిత శాఖలు అప్పగించారని చెప్పారు.. పౌరసరఫరాలు, టూరిజం, సినిమాటోగ్రఫీ శాఖలు కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. నాదెండ్ల మనోహర్ నిర్వర్తించే ఆహారం, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను అభివృద్ధి చేస్తాము. రేషన్ కార్డుదార్లకు నిత్యావసరాలు పంపిణీపై ప్రత్యేక దృష్టిపెడతాము. అదే విధంగా రైతుల నుంచి పంటల కొనుగోలు విధానం, వారికి సొమ్ములు చెల్లించడంలో మెరుగైన విధానాలు అవలంబిస్తామని చెప్పారు.. రాష్ట్రంలో వరి రైతులకు పంట కొనుగోలు డబ్బులు అందించడంలో గత ప్రభుత్వం అనుసరించిన నిర్లక్ష్య పోకడలు, రైతుల వేదనలు స్వయంగా చూశాను. ఆ పరిస్థితులు రానివ్వమని చెప్పారు.

**పర్యాటక ప్రాజెక్టుల ద్వారా ఉపాధి అవకాశాలు**

రాష్ట్రంలో పర్యాటకం అభివృద్ధి జరిగితే ఉపాధి అవకాశాలు చాలా పెరుగుతాయి. ఆహ్లాదకర పర్యాటకంతోపాటు, ధార్మిక, భక్తి పర్యాటకం అభివృద్ధిపై దృష్టి పెడతాము. రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి. పర్యాటక కేంద్రాలలో మెరుగైన వసతులు కల్పించడంతోపాటు రాష్ట్రానికి ఒక బ్రాండ్ కల్పించడంపై దృష్టిపెట్టాలి. అదే విధంగా సినిమా రంగానికి రాష్ట్రంలో ప్రోత్సాహకరం, స్నేహపూరిత వాతావరణం తీసుకువస్తాము. చిత్రీకరణ ప్రాంతాలలో సినీ పరిశ్రమకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు ఈ రంగంలో రాష్ట్ర యువతకు ఉపాధి దక్కేలా చూస్తామని చెప్పారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుగావడానికి ఎనలేని సహకారం అందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి, ప్రజలతో నేరుగా సంబంధ బాంధవ్యాలు కలిగిన మంత్రిత్వ శాఖలు కేటాయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జనసేన పార్టీకి కేటాయించిన శాఖల ద్వారా చిత్తశుద్ధితో ప్రజా సేవలు చేస్తామన్నారు. నేను నిర్వర్తించబోయే శాఖలపై మరింత లోతైన అధ్యయనం జరిపి ప్రజలకు అత్యంత మేలైన ఫలాలను అందించడానికి శక్తి వంచన లేని కృషి చేస్తానని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు.

# జాబులు ఇచ్చేది బాబే :ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- పెట్టుబడులు తెచ్చేది బాబే అని ఏపికి మంచిరోజులు వచ్చాయని అన్ని వర్గాలకు సమన్యాయం సుపరిపాలన ఒక్క ఎన్డీయే ప్రభుత్వం వల్లనే సాధ్యమవుతుందని గుంటూరు పశ్చిమ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం బాధ్యతలు స్వీకరించిన వెంటనే నిరుద్యోగులకు మెగా డిఎస్సి ప్రకటించి తొలి అయిదు ఫైళ్ళ పైన సంతకాలు పెట్టి విశ్వసనీయత చాటుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు. డిఎస్సి అభ్యర్థులు, తెలుగుయువత విద్యార్థులతో కలిసి గుంటూరు పశ్చిమ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి అంబేద్కర్ సర్కిల్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంతరం ధాంక్యూ సిఎం సార్ పేరుతో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరుద్యోగ యువతకు ఇచ్చినహామీ మెగా డిఎస్సి మొదటి సంతకాన్ని పెట్టి వారి భవిష్యత్ కు బంగారు బాటవేశారని కొనియాడారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ఇచ్చిన మాట కోసం టీడీపీ కూటమి రాష్ట్రంలో విజయం సాధించగానే నిరుద్యోగులకు ఇచ్చిన హామీ అమలుకు బాట వేశారు. ఎన్నికల చెప్పిన హామీలను బాధ్యతలు స్వీకరించిన వెంటనే మొదటి 5 ఫైళ్ళ పైన ఏపి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం, పెన్షన్ల పెంపుపై మూడో సంతకం,అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణపై నాలుగో సంతకం, స్కిల్ సెన్సెస్ (గణన) పై ఐదో సంతకం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి యువనేత నారాలోకేష్ విశ్వసనీయత చాటారని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అందుకే 5 రోజులపాటు ముఖ్యమంత్రికి కృతజ్ఞత తెలిపారు.లబ్ధిదారులతో కృతజ్ఞతలు తెలియజేసే విధంగా కార్యక్రమాలు రూపొందిస్తున్నామన్నారు. రాబోయే 5సం. లలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీ 20లక్షల ఉద్యోగాలు పూర్తిగా అమలు చేస్తామని స్పష్టం చేశారు.. వైసీపీ రాక్షస పాలనకు అంతం పలికిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గతంలో చంద్రబాబు నాయుడు గారి హయాంలో ఏవిధంగా రాష్ట్రానికి పెట్టుబడుల వరద అయ్యి వచ్చాయో గుర్తు చేసారు. జాబులు ఇచ్చేది బాబే - పెట్టుబడులు తెచ్చేది బాబే అని ఏపికి మంచిరోజులు వచ్చాయని అన్ని వర్గాలకు సమన్యాయం సుపరిపాలన ఒక్క ఎన్డీయే ప్రభుత్వం వల్లనే అయ్యిద్దని గుంటూరు పశ్చిమ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి అన్నారు. గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూబి "జాబులు ఇచ్చేది బాబే - జాబులు తెచ్చేది బాబే "అంటూ థాంక్యూ సీఎం సార్ అంటూ తెలుగుయువత జిల్లా అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. నిరుద్యోగులకు ఆనాడు జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రావటానికి ప్రతిఏటా మెగా డిఎస్సి పెడతామని వచ్చిన వెంటనే 24,000 డిఎస్సి పోస్టులు భర్తీ చేస్తామని దొంగ హామీలిచ్చి చివరకు అప్పటి మంత్రి బొత్స తో కేవలం 7,500 పోస్టులు మాత్రమే ఖాళీలు ఉన్నాయని చెప్పి అవికూడా ఎన్నికల నోటిఫికేషన్ ముందు మెగా పేరుతో దగా డిఎస్సి అంటూ ప్రకటించి అవి కూడా భర్తీ చెయ్యకుండా మోసం చేసారని జగన్ ప్రకటించిన 7,500 పోస్టులకు రెట్టింపు చేసి 16,347 డిఎస్సి పోస్టులతో నారాచంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మరుక్షణమే మెగా డిఎస్సి ఫైల్ పైన తొలిసంతకం చేసి నిరుద్యోగుల పక్షపాతిగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు,బిజెపి జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర, జోన్-5 ఇంచార్జ్ కోవెలమూడి రవీంద్ర,అర్బన్ టిడిపి అధ్యక్షులు డేగల ప్రభాకర్ మాట్లాడారు. కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ పరిశీలకులు సింహాద్రి కనకాచారి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహన్ కృష్ణ,కార్యదర్శులు సుఖవాసి శ్రీనివాసరావు ,జిల్లా టిడిపి అధికార ప్రతినిధి దామచర్ల శ్రీనివాస రావు, అర్బన్ టిడిపి ప్రధాన కార్యదర్శి ముత్తినేని రాజేష్, టిడిపి జనసేన బిజెపి పలు డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు డిఎస్సి అభ్యర్థులు ,తెలుగుయువత విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

